క్లుప్తంగా

పేద కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందజేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

కె.పల్లెపాలెం (కొత్తపట్నం): మదర్ థెరిస్సా హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కె.పల్లె పాలెం మత్స్యకారుడి కుటుంబానికి ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కె.పల్లె పాలెం గ్రామానికి చెందిన వల్లభుని నవీన్ కుమార్తెకు 9 నెలల పాప ఉంది. ఆమె గుండెకు రంధ్రం ఉందని హాస్పిటల్‌కు తిప్పుతుండగా నవీన్‌కు కూడా ఆరోగ్యం క్షీణించింది. ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా కిడ్నీలు పాడైపో యాయని డాక్టర్లు నిర్ధారించారు. నవీన్ కుటుం బం పూట కూడా గడవని పరిస్థితిలో ఉండగా, విషయం తెలుసుకున్న మదర్ థెరిస్సా హెల్పిం గ్ ఆర్గనైజేషన్ టీం సభ్యులు నిత్యావసర సరు కులు, రైస్ బ్యాగ్ అందించారు. దాత పోకూరి శ్రీనివాసరావు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆర్గనైజర్ డి.కేశవ, సభ్యులు పాల్గొన్నారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

- 17 కోడిపుంజులు, 7 బైకులు స్వాధీనం



పోలీసులు అదుపులోకి తీసుకున్న కోడిపందెం జూదరులు

చీమకుర్తి: మండలంలోని గోనేపల్లివారిపాలెం పొలాల్లో నిర్వహిస్తున్న కోడిపందేలపై ఆది వారం సాయంత్రం పోలీసులు దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నారు. వారి నుంచి 7 బైకులు, 17 కోడిపుం జులు, రూ.13,600 నగదు స్వాధీనం చేసుకు న్నారు. ఎస్సై జీ రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.

జీ 20లో భారత్ పాత్ర కీలకం



సదస్సులో పాల్గొన్న రమేష్

ఒంగోలు టౌన్: చరిత్రలో తొలిసారిగా జీ 20 దేశాలకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్.. కీలక పాత్ర పోషిస్తోందని బీజేపీ జనరల్ సెక్రటరీ రమేష్‌నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక క్విస్ కళాశాలలో జీ 20 సమ్మిట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది డిసెంబరు 1న జరిగే జీ 20 సదస్సుకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుండటం ప్రతి ఒక్కరికీ గర్వకా రణమన్నారు. ప్రపంచ ప్రజల శ్రేయస్సును నిర్ధారించడానికి ప్రపంచం ఒక ఫ్యామిలీ అనే ఆలోచనను రూపొందించడానికి నిర్వహిస్తున్న ఈ సదస్సులో భారత్ ముఖ్యమైన పాత్ర పోషించనుందన్నారు. గ్రీన్ డెవలప్‌మెంట్, వాతావరణ మార్పులు, ఎస్డీజీల పురోగతిని వేగవంతం చేయడం, సాంకేతిక పరివర్తన, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మహిళల అభి వృద్ధి అనే అంశాలను ఈ సదస్సులో చర్చిం చనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, కళాశాల చైర్మన్ ఎస్. సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ హనుమం తరావు తదితరులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం అనూరాధ నక్షత్రం చవితి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్ర భాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

త్రిపురాంతకం: దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై ఫిర్యాదు చేసినట్లు ఆసంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎస్ బాజీ పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి కి చెందిన ఒక వ్యక్తిపై దాడి జరిగినం దున దానిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కులానికి చెందిన వ్యక్తులపై దాడులు జరిగితే సహించమన్నారు. ఎంపీటీసీ సిద్దయ్య, ఖాసీం వలి, నాసరయ్య, మీరావలి, హుస్సేన్, చిన్న కాశిం పాల్గొన్నారు.



ఒంగోలు 44వ డివిజన్‌లో లబ్ధిదారులకు బుక్‌లెట్లు అందిస్తున్న కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి



25వ డివిజన్‌లో బుక్‌లెట్లు అందిస్తున్న డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ



19వ డివిజన్లో స్టిక్కర్లు అంటిస్తున్న దివ్యాంగుడైన గృహ సారధి లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ సురేష్‌బాబు



31వ డివిజన్‌లో బుక్‌లెట్లు అందిస్తున్న కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు

- 'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన
- గడపగడపకూ తిరిగి కార్యక్రమాలు నిర్వహించిన కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఆప్యాయంగా ఆహ్వానించి ప్రభుత్వ పథకాలపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

మార్మోగిన జగన్నినాదం..!

ఒంగోలు/కొత్తపట్నం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తమవుతోంది. పథకాల గురించి ప్రజలకు వివరించి వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకు నేందుకు ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహిస్తున్న జగ నన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న ప్రత్యేక కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్ర తినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆదివారం పెద్ద ఎత్తున ఆయా కార్యక్రమాలు నిర్వహించగా, ప్రజలు కూడా పథ కాలపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ముక్తకంఠం తో మద్దతు తెలియజేస్తున్నారు. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు తమ సంతోషాన్ని పంచుకుంటు న్నారు. ఒంగోలు నగరంలో వైఎస్సార్ సీపీ కార్పొరే టర్లు, డివిజన్ నాయకులు, జగనన్న సచివాల యాల కన్వీనర్లు, గృహ సారధులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అదే విధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోంది. మా నమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్క ర్లను ఆనందంగా తమ ఇళ్లకు అంటించుకుంటు న్నారు. కొత్తపట్నం మండలంలోని మోటుమాలలో సర్పంచ్ కోడూరి గోపి, సచివాలయ కన్వీనర్లు, గృ హసారధులు, పార్టీ నాయకులు గృహాలను సంద ర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వారి అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అం టించారు.



45వ డివిజన్‌లో...



49వ డివిజన్‌లో బుక్‌లెట్లు అందిస్తున్న కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య



35వ డివిజన్‌లో లబ్ధిదారుడి గృహానికి స్టిక్కర్ అంటిస్తున్న కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య



మోటుమాలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న గోపి, నాయకులు

ఘనంగా ఈస్టర్ వేడుకలు





ఒంగోలు జేఎంబీ చర్చిలో క్రీస్తు గీతాలు ఆలపిస్తున్న దైవసేవకులు, భారీగా హాజరైన క్రైస్తవులు

ఒంగోలు టౌన్: ఈస్టర్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శిలువ మీద మరణించిన ఏసుక్రీస్తు తిరిగి పునరుత్థానమైన రోజును క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఒంగోలులోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవా రుజామున 5 గంటలకు కొండమీద చర్చిలో పాస్టర్ అగస్టిన్ దైవసందేశం వినిపించారు. అనంతరం జేఎంబీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ కెనడి, పాస్టర్ పాల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రార్థనలు నిర్వహించారు. సంఘపెద్దలు స్వరూప్ కుమార్, పి.జరూష, కె.రవి, క్రైస్తవులు పాల్గొన్నారు. సెయింట్ థెరిసా చర్చిలో ఫాదర్ డీఎస్ పాల్ దివ్య బలి పూజలు నిర్వహించారు. కబాడిపాలేనికి చెం దిన క్రైస్తవులు లారీలను అందంగా తీర్చిదిద్ది ఈస్టర్ కొండమీదకు వెళ్లి ప్రార్థనల్లో పాల్గొన్నారు. కబాడి పాలెం నుంచి సన్నాయి, వాయిద్యాలతో బయ లుదేరి ఈస్టర్ ఆరాధనలు ముగించుకుని హెచ్‌సీ ఎం హైస్కూల్ నుంచి ట్రంక్ రోడ్డు, కొత్తపట్నం బస్టాండు సెంటరు మీదుగా కబాడిపాలెం చేరుకు న్నారు. చిన్నారులు, యువకులు భారీ సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు. నగరంలోని అనేక చర్చి లలో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. చర్చిలన్నీ భక్తులతో కిటకిట లాడాయి. నగరంలో ఎటు చూసినా పండుగ వాతావరణం కనిపించింది.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు రూరల్: మండలంలోని కరవది బేతేల్ ప్రార్థనా మందిరంలో బేతేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాప కురాలు సిస్టర్ జి.బేబిస్టార్ ఈస్టర్ సందేశాన్ని వినిపించారు. తొలుత పాస్టర్ విక్టర్‌పాల్ మాట్లా డారు. ఈస్టర్ సంగీతాన్ని అందించారు. మండ లంలోని అన్ని గ్రామాల్లో గల ప్రార్థనా మం దిరాల్లో క్రీస్తు సమాధిలో నుంచి లేచిన సమయ మైన ఉదయం 5 నుంచి 7 గంటల వరకు ప్రార్థ నలు నిర్వహించారు. బైబిల్ మిషన్ ప్రార్థనా మం దిరంలో గుంటూరు బైబిల్ మిషన్ గవర్నింగ్‌బాడీ మెంబర్, బైబిల్ మిషన్ జిల్లా ఇన్‌చార్జ్ రెవరెండ్ ఆర్.ఎం.పి.ప్రభాకర్‌కుమార్ వాక్య సందేశాన్ని అందించారు. తొలుత టీవీ గాయని మేరిస్టెల్లా సుమధుర గాత్రంతో ఈస్టర్ సంగీతాన్ని అందిం చారు. పాస్టర్ ప్రభాత్, అవినాష్ సహకరించగా ప్రార్థనల్లో పాల్గొన్న వారికి ఈస్టర్ విందు అందజే శారు. ఉలిచిలో మండల పాస్టర్ల సంఘ అధ్యక్షుడు రెవరెండ్ శేఖర్‌బాబు మాట్లాడారు. ఉలిచి బాప్టిస్టు చర్చిలో చర్చి క్వయర్ పార్టీ వారు ఈస్టర్ సంగీతాన్ని అందించారు. బెతానీయా చర్చిలో పాస్టర్ సుధాకర్ మాట్లాడారు. చేజర్లలో పాస్టర్ ఇశ్రాయేలు, త్రోవగుంటలో పాస్టర్ దాసు బాబు, దేవరంపాడులో పాస్టర్ శేఖర్‌బాబు, పాన కాలపాలెంలో పాస్టర్ ధనరాజు ఈస్టర్ సందే శాన్ని అందించారు.

కొత్తపట్నం: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని మండలంలోని చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లూరు గ్రామంలోని ఎస్‌డీఏ చర్చిలో పాస్టర్ జాకబ్ బైబుల్ సందేశమి చ్చారు. ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



కొత్తపట్నంలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు





కరవదిలోని బేతేల్ ప్రార్థనా మందిరంలో ఈస్టర్ సందేశాన్ని అందిస్తున్న సిస్టర్ బేబిస్టార్, పాస్టర్ విక్టర్‌పాల్



కరవదిలోని బైబిల్ మిషన్ చర్చిలో మాట్లాడుతున్న గుంటూరు గవర్నింగ్‌బాడీ జిల్లా ఇన్‌చార్జ్ కుమార్

ప్రభుత్వ కార్యాలయాలకు అంబేడ్కర్ చిత్రపటాల అందజేత



పోలీస్‌స్టేషన్‌కు అంబేడ్కర్ చిత్రపటాన్ని అందిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

చీమకుర్తి: ప్రభుత్వ కార్యాలయాలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు అందిస్తున్నట్లు చీమకుర్తి మండల ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. అందులో భాగంగా చీమకుర్తిలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసేందుకు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఎస్సై రామిరెడ్డికి ఆదివారం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీమ కుర్తి పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేసేందుకు ఉద్యోగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు రోజుకొక కార్యాలయానికి అంబే డ్కర్ చిత్రపటాన్ని అందిస్తున్నట్లు ఉద్యోగ సం ఘాల నాయకులు బండ్ల డేవిడ్, వేమా శేషు, దాసరి నరసింహారావు, గోళ్ల ప్రతాప్‌కుమార్, దాసరి హను మంతరావు తెలిపారు. ఎస్సైని కలిసి చిత్రపటాన్ని అందించిన వారిలో ఇస్తర్ల శంకర్, తొట్టెంపూడి రాజు, గండూరి నాగరాజు, వేణుగోపాల్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగాభవాని తిరునాళ్ల



గంగాభవాని అమ్మవారికి పూజలు చేస్తున్న మద్దిశెట్టి శ్రీధర్



ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

కురిచేడు: మండలంలోని గంగదొనకొండలో వేం చేసి వున్న శ్రీ గంగాభవాని అమ్మవారి తిరునాళ్ల ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎడ్లబండలాగుడు పోటీలను ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతితో పాటు అన్నదానం చేశారు. మూడు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. శ్రీధర్‌తో పాటు జిల్లా సాం స్కృతిక విభాగం కన్వీనర్ షేక్.సైదా, కురిచేడు సొసైటీ ప్రెసిడెంట్ మర్రి సుబ్రహ్మణ్యం, దర్శి ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, మేరువ పిచ్చిరెడ్డి, వైవీ సుబ్బయ్య, వేమా శ్రీనివాసులు, మేరువ సుబ్బారెడ్డి, బెల్లం చంద్రశేఖర్, గోదల సుబ్బారెడ్డి, అందె సుబ్బారెడ్డి, కండె గంగయ్య, చౌడయ్య, కర్నాటి వెంకటరెడ్డి, ఏసురత్నం పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చినగంజాం: మండల కేంద్రం చినగంజాంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో శ్రీరామ నవమి ఉత్స వాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. శనివారం రాత్రి మహిళా భక్తులు లక్ష తులసీ పూజ నిర్వహించారు. ఆదివారం వలివేటి శ్రీనివాస రావు, జ్యోతి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వ హించి, వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గుంటూరు చానల్ పొడిగింపునకు నిధులు ఇవ్వాలి



ఆమంచికి వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

పర్చూరు: గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించుటకు నిధులు మంజూరు చేయించాలని నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమో హనరావు, కోట హరిప్రసాద్‌లు నియోజకవర్గ ఇన్ చార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌ను కోరారు. ఆదివారం పందిళ్లపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆమంచిని కలిసిన 21 మంది రైతులు తమ సమస్య లను విన్నవించారు. అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు. గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించాలన్న రైతాంగ ఆందోళన ఫలితం గా 2019లో రూ.274.53 కోట్ల పరిపాలన అనుమతి లభించిందని, అయితే నిధులు విడుదల కాలేదని, రైతుల ఆందోళన తరువాత ప్రభుత్వం సర్వేలు చేసి టెండర్‌లు పిలిచిందని ఆయనకు వివ రించారు. వారి సమస్యను విన్న ఆమంచి సానుకూ లంగా స్పందించి నిధులు విడుదలకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీ సరళాదేవి, లావు టౌడేశ్వరి, బోడావుల కృష్ణకుమారి, పర్వ తనేని భూలక్ష్మి, కే నిర్మల, చాగంటి రామసీతమ్మ,డీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షునిగా అనిల్ కుమార్

బేస్తవారిపేట: స్థానిక బస్టాండ్‌లోని కంచర్ల కాంప్లెక్స్ ఆవరణలో మండల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య, అన్ ఎయిడెడ్ బీఈడీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల తిరుప తయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్య క్షులుగా కంచర్ల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దొంతా వెంకట సత్యనారాయణ, కె. వీరనా రాయణ, కె. సాయన్న, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల శరభయ్య, కోశాధికారి లక్కు వీరనారాయణ, గౌరవ అధ్యక్షులుగా కంచర్ల తిరుపతయ్య, ఆర్. రం గయ్య, జాయింట్ సెక్రటరీగా కేవీవీ ప్రసాద్, జి. రంగనాయకులు, మహిళా కార్యదర్శి దొంతా నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరి సోమేశ్వ రరావు, డీసీహెచ్ పోలయ్య, కార్యదర్శులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండ హారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ల వేలం వాయిదా

మార్కాపురం టౌన్: మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 10న గుడ్‌విల్ ఆక్షన్ పద్ధతిలో నిర్వహించాల్సిన కూరగాయల మార్కెట్ స్థానంలో ఏర్పాటు చేయనున్న 80 నూతన దుకాణాలు, తర్లుపాడు రోడ్డులో ట్యాంక్ వద్ద 34 వెజిటెబుల్, 20 నాన్‌వెజిటబుల్ దుకాణాల వేలం వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ తెలిపారు. తిరిగి వేలం నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.